# విదేశీ నిపుణులు

శ్రీ కొడవటిగంటి
కుటుంబరావు

తన్నుకు గారెలతట్టలో పడ్డట్టయింది జర్మనీనుంచి పారిపోయి ఈదేశానికి వచ్చిన యూదులపని.

వాళ్లు ముగ్గురూ కొలాబాలో కొత్త మంచిరకంటీదుకాణంలో కూచుని ఆలోచన చేశారు. బొంబాయినగరంలో చెప్పుకోదగిన లోహపుఫాక్టరీ లేదు. కొద్దిమంది గుజరాతీలు అల్యూమినం కరగేసి రేకుతీసి వంటింటిసామానుగ్గైరాలు అచ్చు వేస్తారు, అంతే. ఫాక్టరీ పెట్టటానికి ఎంతో అక్కర్లేదు, యాభై వేలు చాలు.

ఫాక్టరీ ఏర్పాటయింది. ఒకడు డబ్బు పెట్టాడు, ఒకడికి "స్క్రాప్" కరిగించటం తెలుసు. ఒకడు లాబొరేటరీల్లో చాలా కాలం బీకర్లుకడిగినవాడు, ద్రావకం బుడ్ల మీద లేబెల్సు అంటించినవాడు. ముగ్గురూ నిపుణులే.

రైల్వే కార్ఖానాలు చవుకగా "స్క్రాప్" అమ్ముతాయి. అందులోనుంచి పెద్దముక్కలు చేత్తో ఏరి, సన్న సరుకు యంత్రంమీద జల్లెడ పట్టి, అడుక్కుదిగిన వలిని 400 డిగ్రీలు లోపుగా వేడెక్కిస్తే వైట్ మెటల్ ద్రవించి ఒకవేపు కారిపోతుంది. మిగిలిందంతా గన్ మెటల్. ఈరెండులో పోలూ అచ్చులు పోసి అమ్ముకున్నా బోలెడంత లాభం.

ఇంతలో యుద్ధం వచ్చింది ఫ్యూజ్ బాడీలు చెయ్యటానికి ఇత్తడి కడ్డీలు రెండంగుళాలవి తయారుచెయ్యమన్నారు. ఎగిరి గంతేశారు ఇస్రేలువంశస్థులు. యుద్ధసహాయం చేస్తున్నందుకు మెచ్చి ప్రభుత్వం వారికి కంట్రోలుధరలకు బట్టీలూ, మూసలూ నిర్దుష్టమైన రాగీ, జింకూ ఇప్పించింది. రాగీ, జింకూ నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైనవి. అరవై పాళ్లు రాగీ, నలభై పాళ్లు జింకూ కలిపితే ప్రభుత్వం కోరిన ఇత్తడి తయారవుతుంది. ఇంకేముందీ?

మంచిముహూర్తం చూసి బట్టీ వెలిగించారు. అప్రయోజకుడు, అప్రవీణుడూ అయిన నాటుకూలివాడొకడు బట్టీ ఎక్కి మూసలోకి రాగిదిమ్మెలు దించాడు. బట్టీ మూసాడు, దిగివచ్చాడు, బట్టీకి మంట పెట్టాడు. ఇస్రేలుసంతానం ముగ్గురూ బట్టీ చుట్టూరా నిలబడ్డారు. బట్టీమూతలో నుంచి పైకి వచ్చే జ్వాల వారిమొహాలమీద ఆశాజ్యోతిలాగా ప్రకాశిస్తున్నది.

అరగంట కల్లా రాగి కరిగింది.

“జింకు వేసెయ్యి.” అన్నాడు ఒక భాగస్వామి బట్టీవాడితో. బట్టీవాడు మంట తగ్గించి, బట్టీ ఎక్కి, మూత పక్కకులాగి పెద్ద పట్కారుతో జింకుపలకలు పట్టుకుని కరిగినరాగిలోకి జారవిడిచాడు. మరుక్షణమే బట్టీ బాంబు పేలినట్టు పేలింది. మూసలో కరిగిఉన్న లోహం చూరుదాకా లేచింది. బట్టీవాడు, ఎవరో తోసినట్టు కిందబడ్డాడు. వాడు లేచిచూసేసరికి కార్ఖానా నిర్మానుష్యంగా ఉంది. యూదులు ఐపులేరు.

వారు పారిపోయినారని బట్టీవాడు భావించాడు. కాని ఇది నిజం కాదు. ఈ దురంతానికి కారణమేమిటా అని పంచాయతీ చెయ్యటానికి వారు ఫాక్టరీఅవతలి చివరఉన్న గదిలోకి వెళ్లారు. పని కాస్త జరూరుకనక పెళ్లినడకలు నడవకుండా చేతనయినంత వేగంగా వెళ్లాడు. ముగ్గురిలో ఎవరు ముందు గదిలో అడుగుపెట్టారో వారికే తెలియదు. వాళ్లే పందెపు గుర్రాలై అదే రేస్‌కోర్సయితే అది “డెడ్‌హీట్” అనిపించుకునేదే.

చర్చ చాలా తీవ్రంగా జరిగింది.

“రాగిలో జింకు కలపకుండా ఇత్తడి ఎట్లా అవుతుందో నా కెవరన్నా చెబుతారా?” అన్నాడొకడు.

“రాగీ జింకూ కలిస్తే బాంబు తయారవుతుందని నే నే పుస్తకంలోనూ చదవలేదు.” అన్నాడు మరొకడు. ఇతను చదివిన పుస్తకాలు ఎక్కువభాగం కేటలాగులే కనక అతనన్నమాటకు వేరే రుజువవసరం కూడా లేదు.

“ఆ జింకులో గాని డైనమైట్ ఉండి ఉంటుందా?” అన్నాడు డబ్బుపెట్టిన సోలామన్.

“నాన్సెన్స్!...కావలిస్తే ఎనలైసిస్ చేస్తాను.” అన్నాడు బీకర్లు కడగటంలో చెయ్యితిరిగినవాడు.

మర్నాడు ఇత్తడి తయారుచెయ్యటానికి రెండో ప్రయత్నం జరిగింది. మళ్లీ జింకు బట్టీలో పడగానే బాంబు పేలినట్టు పేలింది. ఈసారి జాగ్రత్తమీద ఉండటం వల్ల బట్టీవాడు అందరికన్న ముందు ఆరుబయలు అందుకున్నాడు.

“నాకీ అగ్గరు అక్కర్లేదు. పనివాళ్లు భయపడి పనిలోకి రారు. అదీ కాక ఇప్పటికే చాలా నష్టమయింది.” అన్నాడు సోలామన్.

“ఇందులో కిటుకేమిటో ఇన్‌స్పెక్టరేటు వాళ్ల నడిగి కనుక్కోవలిసిందే” అన్నాడు స్క్రాపు కరిగించటంలో అద్వితీయుడు.

“నాన్సెన్స్! ఆ నల్లవాడా మనకు చెప్పేది? ఇక తెల్లవాడిప్రతిష్ఠ ఏమైనా ఉంటుందా!” అన్నాడు ద్రావకంసీసాల మీద పదిహేనేళ్ళు చీటీలు అంటించినవాడు,

“అవును. ఆ పనిచేద్దాం.” అన్నాడు సోలామన్, మొహం చాటంత చేసుకుని.

ఇన్‌స్పెక్టరేటుమనిషి వచ్చాడు ముగ్గురు యూదులూ అతని చుట్టూ మూగారు. ఇత్తడి చెయ్యాలంటే రాగీ, జింకూ కలపటం కాక మరేమార్గమైనా ఉందా అని అడిగారు.

ఇన్‌స్పెక్టరేటుమనిషి నోరు తెరిచేలోగా స్క్రాపు కరిగించేవాడికి గొప్ప ఆలోచన తట్టింది.

“ముందు జింకు కరిగించి అందులో రాగివేస్తే?” అన్నాడతను.

“రాగి పూర్తిగా కరిగే సమయానికి బట్టీలో జింకంతా గజ్జిముంగా ఇగిరిపోతుంది.” అన్నాడు ఇన్‌స్పెక్టరేటు మనిషి.

సోలోమన్ ఇక ఆగలేకపోయినాడు.

“కరిగినరాగిలో జింకు వెయ్యగానే అంతెత్తులేచింది. మూసలో చంచాడు కూడా మిగల్లేదు.” అన్నాడు.

ఇన్‌స్పెక్టరేటుమనిషి నవ్వలేదు. అతను బీకర్లు కడిగే వాడికేసి తిరిగి, “నువు కెమిస్టువు కదా, జింకులో నీరుంటుం దని

# ప్రసిద్ధ ఆంధ్రచిత్రకారులు శ్రీ వేలూరి రామమూర్తిగారి నిర్యాణం

## శ్రీ పిలకా లక్ష్మీనరసింహమూర్తి

వేలూరి రామమూర్తిగారు మేనెల 6 వ తేదీని పరమపదించారు. ఈమధ్యనే ప్రకృతిచిత్రకారుడైన భగీరథి పోయారు. భగీరథిగారి మృతి విని తట్టుకోలేక పోయాము. ఇంతకూ తెప్పరిల్లలేదు. ఇంతలో రామమూర్తిగారి మరణవార్త వినవలసివచ్చింది. ఒకదానిపైఒకటి ఆంధ్రచిత్రకళపై దుర్విధి దెబ్బ తీసినట్లయింది.

రెండు మహోన్నతకళాశిఖరాలు వొరిగిపోయాయి ఇద్దరు సౌందర్యపిపాసువులు అనంతములో విలీనమయారు. అనంతకళారహస్యములు ఎరిగిన రెండు కుంచెలు జారిపోయాయి భగీరథిగారు పోవుటతో ప్రకృతిచిత్రకళకు తీరని నష్టము సంభవించింది. రామమూర్తిగారు పోవుట శిల్పమునకు-చిత్రకళకు గొడ్డలిపెట్టు అయింది.

జీవితములో అమూల్యమయిన కానుకలు లభిస్తాయి. ఆ కానుకల విలువ తెలుసుకోకుండానే ఒకప్పుడు వాటినీ పోగొట్టుకుంటాము. ఆంధ్రులకు శిల్ప-చిత్రకళలలో అమూల్యమయిన కానుకగా రామమూర్తిగారు లభించారు. దానిని ఆంధ్రులు పోగొట్టుకున్నారు. వారిని ఇక మనము చూడము. మృత్యుదేవత వారి నైరంతర్యకృషికి అంతరాయము కలిగించి వారివిమననించి విడదీసినది. ఆంధ్రులకు ఆయన మలచిన శిల్పములు - చిత్రములే ఊరట. జీవితములో కొన్ని సంఘటనలు తలుచుకుంటే కొండంత ఉత్సాహము వస్తుంది. రామమూర్తిగారి శిల్పములు, చిత్రములు చూచినప్పుడు అంత ఉత్సాహము దాక్షిణాత్యయువచిత్రకారులకు కలిగింది. ఆయనమరణవార్తతో కాళ్ళుచేతులు ఆడకుండా స్తంభించినట్లయింది.

దైవము చల్లగా చూస్తే ఆంధ్రచిత్రకారులలో ప్రతిభావంతులు ఇంకా కొందరు మిగిలారు. చిత్రకళలో కృషి జరుగుతోంది. శిల్పులు ఉన్నారు. శిల్పములు తయారుచేస్తున్నారు. కాని ప్రావీణ్యము గడించినవారు పదికాలాలపాటు బాగుంటే మహోత్కృష్టమయిన కృషి-చిత్రకళారంగములో జరుగుతుందని కదా ఆశ. రామమూర్తిగారు ద్విగుణీకృతోత్సాహముతో ఇంకా కృషిచేస్తారని ఆశించాము, గర్వపడ్డాము. ఇంతలో వారిలోకము వీడిపోయారన్న వార్త కర్ణకఠోరముగా వినవలసివచ్చింది.

ఎటుచూచినా కళాశీలిజీవితము మెరుపులా మాయమైపోతుంది. ప్రశాంతముగా ఆకులచాటున ఉన్న రంగురంగుల పిట్ట ఎగిరిపోయినట్లు ఇట్టే జీవితము గడచిపోతుంది. అర్ధనిమీలితనేత్రములతో ఆకులచాటునే ఉండి అనంతవర్ణములు పరికించి ఆనందతన్మయత్వములో తుర్రున ఎగిరి పోతుంది రంగు రంగుల పిట్ట. ఏకలకలము దాని ప్రశాంతతకలచితే ఎగిరిపోయిందో. ఏ సౌందర్యసీమకో! ఏ ఋషివాటికకో వెళ్లిఉంటుంది. దానికి ఎగిరే రెక్కలకింద బంగారువర్ణము ఉంది. అది ఎన్ని బంగారు కలలు కన్నదో, కళాశీలిజీవితముకూడా లిప్తలో గడచిపోయినట్లు ఉంటుంది. కళలో ఎంత కృషి చేసినా దేహము జరామరణములకు లొంగిపోవలసిందే కదా! రెక్కలు తొడిగి కళాసీమలో ఎగిరిన శిల్పిహృదయ విహంగము నిర్యాణసమయములో ఏ సుందరతరస్వప్నములో కరిగిపోతుందో కదా! శిల్పికి కళాతపస్సులో అన్ని అంతరాయములను అధిగమించిపోగల మనోనిబ్బరము ఉంటుంది. ఆ మనోబలంసహాయంవల్లనే అతడు కళలో గమ్యస్థానము పొందుతాడు. రామమూర్తిగారు అట్టి మనస్థైర్యముతోను, చిత్తశుద్ధితోను శిల్పచిత్ర కళలకు రెంటికీ సేవచేశారు. రెండుకళలలోను ఆయన పట్టినది బంగారమైంది.

రామమూర్తిగారు ప్రమోదకుమారచటర్జీగారివద్ద చిత్రకళ నేర్చుకొన్నారు. స్వయంకృషివల్లనే శిల్పములో చక్కని కృషి చేశారు. రెండుకళలలోను ఆయన సిద్ధహస్తులు. వీరు వయస్సులో ఇప్పటి యువచిత్రకారులకన్న బాగా పెద్దవారగుటచేతను, స్వతః ఆయననుగూర్చి ఆయన చెప్పుకొననివారగుటచేతను రామమూర్తిగారినిగూర్చి చాలామంది యువచిత్రకారులకు రెండుమూడేళ్ళవరకు తెలియదు. ఫలసమృద్ధిఅయిన వృక్షము వంగిఉన్నట్లు అనేకసుగుణములు కలిగిన రామమూర్తిగారు మితభాషి. వారి చిత్రములు ఢిల్లీ, మదరాసు, కేలికట్ మొదలయిన నగరాలలో జరిగిన అఖిలభారతచిత్రకళాప్రదర్శనములలో ప్రదర్శించుటవల్ల శిల్ప, చిత్రలేఖనములలో వీరికి ఉన్న శక్తి తెలుసుకుందుకు వీలుకలిగింది. ముఖ్యంగా దక్షిణదేశంలో ఉన్న అనేకమంది యువచిత్రకారులకు వీరు గౌరవనీయులు. ఈమధ్య వీరి చిత్రములు కొందరికి నూతనచైతన్యము కలిగించి మంచికృషికి దోహదములైనవి.

ఇంచుమించుగా రామమూర్తిగారికి ఏభై సంవత్సరములు ఉంటాయనుకుంటాను. ఇంతవరకు వారు చేసిన ముఖచిత్రములలోకాని, ఊహాచిత్రములు శిల్పములలో కాని ఇది మొదటిరకము, ఇది రెండవరకము అని ఎంచలేము. ప్రతిఒక్క-చిత్రము గొప్పదే. ప్రతిఒక్క-శిల్పము చూచి ఆయనలోని అసాధారణమైన ప్రతిభకు వినీతాంజలులు ఘటించుతాము. ఒక్క-చిత్రముతో ఒక్క-

---

తెలీదూ! అది గాలిలో ఉంచే తడి పీలుస్తుందని ఎరుగవూ? జింకు బట్టీలో వెయ్యేక పూర్వం కనీసం 200 డిగ్రీలు వెచ్చపెట్టాలి," అన్నాడు.

విదేశ లోహప్రవీణులు విజయప్రదంగా ఇత్తడి తయారుచేశారు కాని ఇకముందు ఈ నల్లవాణ్ణి ఏమీ అడగదలచలేదు.

అందుచేతనే యుద్ధకాలంలో నల్లవాళ్ల ఫాక్టరీలు తెల్లవాళ్లు తప్ప ఇంకెవరూ తయారుచేయలేరనుకున్న అనేక మిశ్రలోహాలూ. హార్డెనింగు ఎలాయిటూ తయారుచేసి విదేశీప్రవీణులను కంగారు పెట్టాయి.